https://snapfrom.com/ https://instagramvideodownloader.net/ https://instadl.app/

కంచెకు నిప్పు.. వృద్ధ రైతు సజీవ దహనం

జనగామ జిల్లాలో ఘటన

రఘునాథపల్లి: కంచెలో ఎండిపోయిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను కాల్చి వేస్తుండగా మంటలు చుట్టుముట్టి ఓ వృద్ధ రైతు సజీవ దహనమయ్యాడు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం రామన్నగూడెంలో శుక్రవారం జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మామిడి యాదగిరి (70) గ్రామం సమీపంలో పశువుల మేత కోసం ఓ రైతు కంచెను కౌలుకు తీసుకున్నాడు. అందులో ఎండిన కంప చెట్టు, పిచ్చి మొక్కలు పెరిగిపోవటంతో వాటిని కాల్చేందుకు యాదగిరి మధ్యాహ్న సమయంలో వెళ్లి నిప్పంటించాడు. వడగాడ్పుల తాకిడికి ఒక్కసారిగా యాదగిరిని మంటలు చుట్టుముట్టాయి. బయటకు వెళ్లేందుకు యత్నించగా చెట్టు కొమ్మ కాళ్లకి తాకి కిందపడ్డాడు. దీంతో అప్పటికే చెలరేగిన మంటల్లో చిక్కుకుని సజీవదహనమయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ
NIT No.SE/TW/HYD/149 to 169/2023-24 తేది: 31.05.2023
పనుల పేరు : కొన్ని జిల్లాలలో BT రోడ్డు పనులు ఏర్పాటు చేయుట. పనుల సంఖ్య : 21. 21 BT రోడ్డు పనుల మొత్తం వ్యయం: **రూ.2695.50 లక్షలు,** బిడ్ దాఖలు ప్రారంభ తేది : **07.06.2023న సా.5.00 గం.** ముగింపు తేది : **22.06.2023న మ.3.00 గం.** తదుపరి వివరాలను https://tender.telangana.gov.in// లో చూడవచ్చును. **ఫోన్ నం. 9492770365**
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్
DIPR RO No.578-DP/CL/Advt/1/2023-24, Dt: 02.06.2023

అదనపు కలెక్టర్, జగిత్యాల జిల్లా
లేఖ నెం.2170/బి3/టెండర్స్/2023 **టెండర్ ప్రకటన** తేది: 04.06.2023
జగిత్యాల జిల్లా యందు (14) KGBVs, (1) URS & (13) KGBV Type IV-Girls Hostels attached to Model Schools లలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను కిరాణా సరుకులు, కూరగాయలు, పండ్లు, స్కిన్ లెస్ బ్రాయిలర్ చికెన్, మటన్ కోడిగ్రుడ్లు, పాలు, నెయ్యి, దూద్ పేడ, స్నాక్స్ మొదలగునవి సరఫరా చేయుటకు ఆసక్తి గల సరఫరాదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ దరఖాస్తు ప్రారంభ తేది: 05.06.2023 నుండి తేది: 09.06.2023 వరకు.పూర్తి వివరాలకు ఫోన్ నెం.9515060241 & 9515060243లలో సంప్రదించగలరు.
సం/- జిల్లా విద్యాధికారి & ఎక్స్ అఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్షా, జగిత్యాల జిల్లా
DIPR RO No.2664-PP/CL/Advt/1/2023-24, Dt: 02.06.2023

తెలంగాణ ప్రభుత్వం
మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జయశంకర్ భూపాలపల్లి
ఉద్యోగ నియామక ప్రకటన తేది: 02-06-2023
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖపరిధిలోని చైల్డ్ హెల్ప్‌లైన్ లో ఖాళీగా ఉన్న ప్రాజెక్ట్ కోఆర్డినేటర్-01, కౌన్సిలర్-01, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్-03, కేస్ వర్కర్స్-03 పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. కావున అర్హత గల అభ్యర్థులు తేది: 03-06-2023 నుండి 13-06-2023 లోపు తమ దరఖాస్తులు, జిల్లా బాలల పరిరక్ష విభాగం నందు సమర్పించగలరు, అర్హత మరియు ఇతర వివరాల కొరకు www.bhoopalapally.telangana.gov.in నందు లేదా బాల రక్షా భవన్ కార్యాలయం, మంజూర్ నగర్ భూపాలపల్లి, ఫోన్ : 9848416376 గారిని సంప్రదించగలరు.
సం/- జిల్లా సంక్షేమాధికారి, మ.పి.డి. & వ. వృ.శాఖ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా
DIPR RO No.2668-PP/CL/Advt/1/2023-24, Dt. 02.06.2023

పురపాలక సంఘ కార్యాలయము, బాన్సువాడ, జిల్లా కామారెడ్డి
నెం.యం.సి.బి/ఈ1/30/2022-23 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు** తేది: 02.06.2023
పురపాలక సంఘం బాన్సువాడ కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలవడం జరిగింది. **మొత్తం పనులు:** (7), **పని వివరములు:** అభివృద్ధి పనులలో భాగంగా బాన్సువాడ మునిసిపల్ పరిధిలో వివిధ వార్డుల యందు 15వ రాష్ట్ర ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి మరియు పురపాలక సంఘం సాధారణ నిధులతో 29.80 లక్షలు. **బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది, సమయం:** 03.06.2023 ఉ.11.00 గంటలకు. **బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది, సమయం:** 12.06.2023 సా.4.00 గంటలకు. ఇతర వివరముల కొరకు **http://tender.eprocurement.gov.in** చూడగలరు మరియు కార్యాలయ పని వేళల యందు ఫోన్ నం. 9912844530కు సంప్రదించగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘం, బాన్సువాడ
DIPR RO No.2651-PP/CL/Advt/1/2023-24, Dt. 02.06.2023

తెలంగాణ ప్రభుత్వం
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
టెండరు ప్రకటన
నం.01/2023-24, తేది:22.05.2023, **పని పేరు:** మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండలం, చౌదర్‌పల్లి గ్రామం వద్ద వెంకటమ్మ చెరువుకు మరమ్మతు మరియు పునరుద్ధరణ పని కోసం O&M అంచనా (2వ పిలుపు). **మొత్తం** రూ.15.15 లక్షలు. నం.03/2023-24, తేది:23.05.2023, **పని పేరు:** మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండలం, చౌదర్‌పల్లి గ్రామం వద్ద గోపయ్యకుంట (నంద్యా నాయక్ కుంట)కు మరమ్మతులు మరియు పునరుద్ధరణ పని కోసం O&M అంచనా (2వ పిలుపు). **మొత్తం** రూ.17.50 లక్షలు. **టెండరు ప్రారంభ తేది:** 03.06.2023. **టెండరు ముగింపు తేది:** 12.06.2023. **టెండరు తెరుచు తేది:** 12.06.2023. **కాల వ్యవధి:** 9 నెలలు.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, ఇరిగేషన్, చేవెళ్ళ సర్కిల్
DIPR RO No.2662-PP/CL/Advt/1/2023-24, Dt:02.06.2023

తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ : హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
టెండరు నోటీస్ నం. SE/TSEWIDC/HYD/NIT/391 to 418/2023-24 తేది : 02.06.2023
MOMB క్రింద ఇంతకుముందరి అదిలాబాద్ జిల్లాలో మండల్ రీసోర్స్ సెంటర్ (2), సబ్-సెంటర్లు (11), విరేజ్ ఆర్గనైజేషన్ బిల్డింగ్ (10), గ్రంథాలయ భవనమునకు ప్రహరీ గోడ, BC బాయిస్ హాస్టల్, గ్రంథాలయ భవనము, షాదీఖానా నిర్మాణం, ZPHS, కబీరీకుల మౌలిక సదుపాయాలు పటిష్టపరచుట. (ఒక్కొక్కటి రూ. 15.00 నుండి 154.60 లక్షల వరకు) (క్ర.సం.1 & 2 (1వ పిలుపు) & 3 నుండి 28 (రీకాల్).ఆన్‌లైన్‌లో బిడ్ దాఖలు మరియు స్వీకరణకు చివరి తేది : **16.06.2023 సా.5.00 గం.వరకు.** గమనిక: **G.O.Ms. No.59, I&CAD, dt. 21.05.2018 ప్రకారం SC కమ్యూనిటీ కోసం NIT No. 401, 402, 404, 406, 407, 408 & 409 మరియు ST కమ్యూనిటీ కోసం NIT No. 413 & షెడ్డర్ కమ్యూనిటీ కోసం NIT No. 415 రిజర్వ్ చేయబడినది.** గమనిక : G.O.Ms.No.94 of Transport, Roads & Buildings (R.1) Dept., dt. 16.04.08 ప్రకారం అనగా స్టీల్ & సిమెంట్ కోసం మాత్రమే ధర సర్దుబాటు వర్తిస్తుంది. పూర్తి వివరాల కోసం **https://tender.telangana.gov.in**లో చూడవచ్చును లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, TSEWIDC, 3వ బ్లాక్, 4వ అంతస్తు, రాజీవ్ విద్యా మిషన్ బిల్డింగ్, SCERT కాంపౌండ్, E-గేట్ ఎదురుగా, L.B. స్టేడియం, హైదరాబాద్ వద్ద స్వయంగా సంప్రదించవలెను. ఫోన్ నం. 29565991.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, TSEWIDC, హైదరాబాద్
DIPR RO No.2652-PP/CL/Advt/1/2023-24, Dt: 02.06.2023

RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES
(Established through Act No. 18 of 2008)
ANDHRA PRADESH, INDIA
ADMISSION NOTIFICATION FOR UNDER GRADUATE PROGRAMS - 2023-24 A.Y.
No. 01/RGUKT-AP/UG/Admissions/2023-24, **Dt: 03.06.2023**
Online applications are invited from eligible candidates for Admission in to the Six Year Integrated B.Tech Programme in RGUKT AP campuses at Nuzvid, Idupulapaya, Ongole and Srikakulam for the academic year 2023-24. Interested candiates can apply online for admission through AP online center/University website www.rgukt.in
The Last date for receiving online applications is **26.06.2023 upto 05.00 p.m.** Candidates need not send hardcopies to the university. **For detailed notification and other details, visit University website www.rgukt.in**
Sd/- Convener
DIPR RO No. 2126PP/CL/Advt/1/1/2021-22, Dt: 02.06.2023

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్
4వ అంతస్తు, పొదుపు భవన్, హైదరాబాద్ కలెక్టరేట్ కాంప్లెక్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్ 500 001
ఫోన్ నెం: 040-23205367, ఇ-మెయిల్: ee-hyd-tspcb@telangana.gov.in
పర్యావరణ ప్రజాభిప్రాయ ప్రకటన
భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ (MoEF & CC) యొక్క నోటిఫికేషన్ No. S.O. 1533 (E) తేది: 14 సెప్టెంబర్, 2006తో అనుగుణంగా మరియు దాని తదుపరి సర్క్యులర్లు 13.10.2006 & 26.10.2006 ప్రకారం ప్రతిపాదిత ప్రాజెక్ట్ M/s శ్రీ వినాయక మినరల్స్, 12.1406 హెక్టార్లు గని తవ్వకంలో క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్ ఖనిజాలను సేకరించేందుకు కోసం పర్యావరణ బహిరంగ విచారణను ప్రతిపాదించాము. క్వారీ లీజు ఎల్.ఒ.ఐ ను డైరెక్టర్ మైన్స్ & జియాలజీ, తెలంగాణ ప్రభుత్వం వైడ్ నోటీస్ నెం. 2087/R2-3/2018-7 తేది 28.04.2018న 20 సంవత్సరాల కోసం నోటీసు జారీ చేశారు. ప్రతిపాదిత గని లీజు గుండుమల్ గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా (పూర్వం మహబూబ్‌నగర్ జిల్లా), తెలంగాణ రాష్ట్రం సర్వే నెంబర్ 171లో క్వార్ట్జ్ ఉత్పత్తి సామర్థ్యం 2,28,642m³/ సంవత్సరం మరియు ఫెల్డ్‌స్పార్ ఉత్పత్తి సామర్థ్యం 1,37,185.20m³/ సంవత్సరం కోసం ముందస్తు ఏర్పాటు చేసుకోవడానికి ముందస్తు పర్యావరణ అనుమతి పొందడంలో భాగంగా EIA నివేదికను తయారు చేయడానికి టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ (TOR) లెటర్ నెం. SEIAA/TS/-OL/MBNR-69/2021 Dated 26.10.2022న పొందారు. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEFCC), భారత ప్రభుత్వం (GOI) పర్యావరణం (రక్షణ) చట్టం ప్రకారం 1986 ప్రకారం ప్రజాభిప్రాయం ఉండాలని తేది 14 సెప్టెంబర్ 2006న S.O.1533 నోటిఫికేషన్ జారీ చేయబడినది. అందువల్ల పర్యావరణ ప్రజాభిప్రాయం ఉండాలని ప్రతిపాదించారు. ప్రాజెక్ట్ వారు అందించిన ప్రాజెక్ట్ కార్యకలాపాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1	సంస్థ యొక్క చిరునామా	M/s శ్రీ వినాయక మినరల్స్, సర్వే నెంబర్ 171, గుండుమల్ గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా (పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా), తెలంగాణ రాష్ట్రం.
2	ప్రాజెక్ట్ పేరు	M/s శ్రీ వినాయక మినరల్స్: క్వారీ లీజే ఏరియా 12.1406 హెక్టార్లు - క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్
3	సర్వే సంఖ్యలతో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క స్థానం	సర్వే నెంబర్ 171, గుండుమల్ గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా (పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా), తెలంగాణ రాష్ట్రం.
4	చిరునామా & ఫోన్ నంబర్లతో సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు	టి.నరసింహారెడ్డి, 18/3, రాజిరెడ్డినగర్ చంపాపేట్, హైదరాబాద్ ఫోన్ నెంబర్: 9704491111
5	పర్యావరణ సలహాదారు పేరు	అంబిల్ ఎన్విరాన్ ప్రై.లి 2-22-144/A, నవోదయ కాలనీ, ఉషా ముళ్ళపూడి రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072. ఫోన్ నెంబర్ 9885253445.
6	ప్రాజెక్ట్ యొక్క మూలధన వ్యయం (మొత్తం)	రూ.120.0 లక్షలు
7	కార్యాచరణ రేఖ మరియు సామర్థ్యం	M/s శ్రీ వినాయక మినరల్స్ వారు 12.1406 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గనిలో క్వార్ట్జ్ ఉత్పత్తి సామర్థ్యం 2,28,642m³/ సంవత్సరం మరియు ఫెల్డ్‌స్పార్ ఉత్పత్తి సామర్థ్యం 1,37,185.20m³/ సంవత్సరం కోసం పూర్తిగా ఉపరితల సెమీ మెకనైజ్డ్ గని తవ్వకం.
8	పర్యావరణ ప్రజాభిప్రాయం యొక్క తేదీ / సమయం / వేదిక	తేది: 03.07.2023 ఉ.11.00 గంటలకు ప్రతిపాదిత క్వారీ లీజు ఏరియా ప్రాంగణంలో సర్వే నెంబర్ 171, గుండుమల్ గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా (పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా), తెలంగాణ రాష్ట్రం.
9	ఎగ్జిక్యూటివ్ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) & ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ముసాయిదా EIA నివేదిక లభించు ప్రదేశము. 1. కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, నారాయణపేట జిల్లా. 2. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, నారాయణపేట జిల్లా. 3. జనరల్ మేనేజర్ కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, నారాయణపేట జిల్లా. 4. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయం, జిల్లా పరిషత్, నారాయణపేట జిల్లా. 5. సభ్య కార్యదర్శి కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు, పర్యావరణ భవన్, A-3, పారిశ్రామిక వాడ, హైదరాబాద్ - 500018. 6. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, నిసర్గ భవన్, జిమ్మయ్య రోడ్, 7వ డి మెయిన్ రోడ్, శివానగర్, బెంగళూరు, కర్ణాటక - 560079. 7. ప్రాంతీయ అధికారి, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, పర్యావరణ మంత్రిత్వ శాఖ అటవీ మరియు వాతావరణ మార్పు, తెలంగాణ ప్రభుత్వం,3వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్. 8. పర్యావరణ అడవులు మరియు సాంకేతిక విభాగం, తెలంగాణ ప్రభుత్వం, 4వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్. 9. జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ కార్యాలయం, జోనల్ కార్యాలయం, 6-3-1219, బ్లాక్ -సి, వార్డ్ నెం.91, ఉమా నగర్, నియర్ కంట్రీక్లబ్, బేగంపేట, హైదరాబాద్ - 500016. 10. పర్యావరణ అధికారి కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, 4వ అంతస్తు, పొదుపు భవనం, హైదరాబాద్ కలెక్టరేట్ కాంప్లెక్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్ - 500001 11. తహసీల్దార్ కార్యాలయం, కోస్గి మండలము, నారాయణపేట జిల్లా. 12. గ్రామపంచాయతీ కార్యాలయం, గుండుమల్ గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా. 13. ఎగ్జిక్యూటివ్ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) అందుబాటులో వుండే గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలు, మహబూబ్‌నగర్ జిల్లా, కోస్గి మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, ముదిరెడ్డిపల్లి, అప్పయ్యపల్లి, అమిలకుంట్ల, కొమ్మూరు, పగిడ్యాల & గోవిందపల్లి	

సూచనలు: ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా ప్రభావితమయ్యే అవకాశం ఉన్న ప్రాజెక్ట్ సైట్ / సైట్లలో ఉన్న బోనఫైడ్ నివాసితులు, పర్యావరణ సమూహాలు మరియు ఇతరులతో సహా అన్ని వ్యక్తుల నుండి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 30 రోజుల్లోపు ప్రజల అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరాలు ఆహ్వానించబడతాయి. పైన పేర్కొన్న వారందరూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు యొక్క సంతకం చేసిన అధికారికి వ్రాతపూర్వక సూచనలు / అభ్యంతరాలను సమర్పించవచ్చు మరియు పైన పేర్కొన్న తేది, సమయం మరియు వేదికపై బహిరంగ విచారణలో కూడా పాల్గొనవచ్చు.
స్థలం : హైదరాబాద్
తేది : 02.06.2023
సం/- పర్యావరణ అధికారి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్.
DIPR RO No.2670-PP/CL/Advt/1/2023-24, Dt. 02.06.2023

మనుషులతో పోలిస్తే కోతుల్లో వ్యాధులు లేకపోవడంపై భారీ అధ్యయనం

233 వానర జాతులకు చెందిన 809 జన్యుక్రమాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

భారత్‌లో 19 వానర జాతులకు చెందిన 83 నమూనాలను విశ్లేషించిన సీసీఎంబీ

మన జన్యువుల్లో ఒక చిన్న మార్పు ఉన్నా ఏదో ఒక రకమైన వ్యాధికి గురికావడం ఖాయం. కానీ మనిషికి అతిదగ్గరి చుట్టంగా చెప్పుకొనే వానరాల్లో మాత్రం ఇలా ఉండదు. జన్యుపరమైన మార్పులు ఎన్ని ఉన్నా వాటికి మనలా వ్యాధులు అంటవు. ఎందుకిలా? ఈ విషయాన్ని తెలుసుకొనేందుకే హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) సహా అంతర్జాతీయ శాస్త్రవేత్తలు ఓ భారీ అధ్యయనాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఇందులో భాగంగా సుమారు 233 వానర జాతులకు చెందిన 809 జన్యుక్రమాలను మానవ జన్యుక్రమాలతో పోల్చి చూశారు. భారత్‌లోని 19 వానర జాతులకు సంబంధించిన 83 నమూనాల జన్యుక్రమ నమోదు, విశ్లేషణ బాధ్యతలను సీసీఎంబీ చేపట్టింది. అంతరించిపోతున్న వానర జాతుల సంరక్షణకు, జన్యుపరమైన వ్యాధులను మరింత లోతుగా అర్థం చేసుకునేందుకు ఈ అధ్యయనం ఉపయోగపడుతుందని అంచనా.

వానర రహస్యం రట్టయ్యిందా?

మానవ, వానర జన్యుక్రమాలను పోల్చి చూసినప్పుడు రెండింటిలోనూ సుమారు 43 లక్షల మిస్‌సెన్స్ జన్యుమార్పులు ఉన్నట్లు స్పష్టమైంది. ఈ ప్రత్యేకమైన జన్యు మార్పులు శరీరానికి అవసరమైన అమైనోయాసిడ్ల రూపురేఖలను మార్చేస్తాయి. ఫలితంగా ఈ అమైనో యాసిడ్లతో తయారయ్యే ప్రొటీన్లు కూడా సక్రమంగా పనిచేయకుండా మనం వ్యాధుల బారిన పడుతూంటాం. అయితే ప్రస్తుతం ఏ మార్పుల కారణంగా మనకు వ్యాధులు వస్తున్నాయన్నది గుర్తించడంలో చాలా పరిమితులున్నాయి.

ప్రత్యేకమైన జన్యుమార్పులు గుర్తింపు...

జన్యుమార్పులు వందలు, వేల సంఖ్యలో ఉండటం దీనికి కారణం. మధుమేహం, గుండెజబ్బులాంటి ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకూ జన్యుపరమైన మూలకారణం ఇప్పటివరకూ తెలియకపోవడానికి కూడా జన్యు మార్పులకు సంబంధించిన సమాచారం లేకపోవడమూ ఒక కారణం. ఈ నేపథ్యంలోనే శాస్త్రవేత్తలు... వానరులు, మనుషుల జన్యుక్రమాలను సరిపోల్చే పరిశోధన చేపట్టారు. కొన్ని వ్యాధులు ఒకటి కంటే ఎక్కువ జన్యువుల్లో వచ్చిన మార్పుల వల్ల పుడతాయని... మొదట్లో వాటి ప్రభావం తక్కువగానే ఉన్నా క్రమక్రమంగా ఈ జన్యుమార్పులన్నీ కలిసికట్టుగా పనిచేయడం మొదలుపెట్టి మధుమేహం, కేన్సర్ వంటి వ్యాధులుగా పరిణమిస్తాయని అంచనా.

లయన్ టెయిల్డ్ మకాక్

కొన్నింటిని గుర్తించాం...

మానవులు, వానరాలను వేరు చేసే 43 లక్షల ప్రత్యేకమైన జన్యుమార్పులు (మిస్‌సెన్స్ మ్యుటేషన్స్) లలో ఆరు శాతం వాటిని ఇప్పటికే గుర్తించామని, ఇవి మనుషుల కంటే వానరాల్లోనే చాలా ఎక్కువగా ఉన్నాయని కృత్రిమ మేధ కంపెనీ ఇల్యూమినా ఉపాధ్యక్షుడు కైల్ ఫార్ తెలిపారు. ఈ ఆరు శాతం జన్యుమార్పులు మానవ వ్యాధులు వానరాలకు అంటకుండా కాపాడుతున్నట్లు భావిస్తున్నామని ఆయన చెప్పారు. వ్యాధికారక జన్యుమార్పులను గుర్తించేందుకు తాము ప్రైమేట్ ఏఐ-3డీ అనే డీప్ లెర్నింగ్ అల్గారిథమ్‌ను ఉపయోగించామని చెప్పారు. ఈ అల్గారిథమ్ జన్యుశాస్త్రానికి సంబంధించిన చాట్‌జీపీటీ అనుకోవచ్చు. చాట్‌జీపీటీ మనుషుల భాషను అర్థం చేసుకుంటే ప్రైమేట్ ఏఐ-3డీ జన్యుక్రమాన్ని అర్థం చేసుకోగలదు. అంతే తేడా!

విస్తృత స్థాయిలో వానర జన్యుక్రమం నమోదు...

ఈ అధ్యయనంలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేకానేక వానర జాతుల జన్యుక్రమాలను నమోదు చేశారు. ''ఐదు గ్రాముల బరువుండే చిన్న కోతి మొదలుకొని చింపాంజీల వరకూ... భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే కనిపించే వెస్టర్న్ హూలాక్ గిబ్బన్, పశ్చిమ కనుమల్లో నివసించే లయన్ టెయిల్డ్ మకాక్ వరకు అనేక వానర రకాల జన్యుక్రమాలను ఇందులో నమోదు చేశారు. ఈ స్థాయిలో వానర జన్యుక్రమ నమోదు జరగడం ఇదే మొదటిసారి''అని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ గోవింద స్వామి ఉమాపతి 'సాక్షి'తో మాట్లాడుతూ చెప్పారు. భూమ్మీద ఉన్న మొత్తం వానర జాతుల్లో దాదాపు సగం జాతుల జన్యుక్రమం ఇప్పుడు అందుబాటులో ఉందని అంచనా. ఈ విస్తృతస్థాయి జన్యుక్రమం ఫలితంగా వానరాల జన్యుక్రమాలను పోల్చి చూడటం సాధ్యమైందని, తద్వారా పరిణామ క్రమంలో వాటిలో వచ్చిన మార్పులను కూడా పరిశీలించే అవకాశం దక్కిందని డాక్టర్ ఉమాపతి తెలిపారు. అంతేకాకుండా వానరాలను మనుషులను వేరు చేసే అంశాలేమిటన్నది కూడా మరింత స్పష్టమవుతుందన్నారు. జన్యుక్రమాలు అందుబాటులోకి రావడం పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమే కాకుండా... మనకు వచ్చే వ్యాధుల వివరాలు తెలుసుకోవడానికి, వానరాల సంరక్షణకూ ఉపయోగపడుతుందని వివరించారు. ''వానర జన్యుక్రమ నమోదు.. వాటిని సంరక్షించాల్సిన అవసరాన్ని మరింత గట్టిగా చెబుతున్నాయి''అని సీసీఎంబీ డైరెక్టర్ వ్యాఖ్యానించారు. ఈ అధ్యయనం ఫలితం ఇంకొకటి కూడా ఉంది. మనిషికి మాత్రమే ప్రత్యేకమనుకున్న జన్యుపరమైన అంశాలు దాదాపు సగం తగ్గాయి! అంటే మనిషికి.. వానరానికి మధ్య ఉన్న అంతరం మరింత తగ్గిందన్నమాట!

వెస్టర్న్ హూలాక్ గిబ్బన్

- సాక్షి, హైదరాబాద్

ఆరిజిన్ డెయిరీ భాగస్వామి.. ఆత్మహత్యాయత్నం

▶ మొదటి పేజీ తరువాయి

ఆత్మహత్య చేసుకుంటున్నానని పేర్కొంటూ.. న్యాయమూర్తులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ, మీడియాను ఉద్దేశించి షెజల్ ఒక సూసైడ్ నోట్ రాసింది.

వేధింపులు, అవమానం భరించలేక..

హైదరాబాద్‌లోని మణికొండకు చెందిన షెజల్ ఢిల్లీలోని జంతర్‌మంతర్, తెలంగాణ భవన్, ఇండియా గేట్ వద్ద మూడురోజులు వినూత్నంగా నిరసన తెలియజేసింది. జాతీయ మానవహక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. నాలుగో రోజు శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్ పార్కింగ్ ప్రాంతంలో చెదలు నివారణ మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. 'నన్ను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆయన అనుచరులు భీమాగౌడ్, చిల్లరపు సంతోష్, కుమ్మరి పోచన్న, కొనుకి కార్తికేలు కొంత కాలంగా మానసికంగా, రకరకాలుగా హింసిస్తున్నారు. ఎమ్మెల్యే చిన్నయ్య నన్ను వేధిస్తూ, అనుచరులతో చంపుతానని బెదిరిస్తుండడంతో ఢిల్లీకి వచ్చి నిరసన తెలియజేస్తున్నా. అయితే రెండురోజుల నుంచి ఎమ్మెల్యే అనుచరులు సోషల్ మీడియాలో నా ఫొటోలు మార్ఫింగ్ చేస్తూ, నా గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ తీవ్ర మనస్తాపానికి గురిచేస్తున్నారు. గోలీ శివ, ఇంకో వ్యక్తి కూడా నా గురించి తప్పుడు ప్రచారం చేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారు. పలుసార్లు తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు చేసి నా కేసు నమోదు చేయకపోగా తిరిగి నా మీదే తప్పుడు కేసులు పెడుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు, అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నా. చనిపోయిన తర్వాతైనా నాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నా..'అని షెజల్ నోట్‌లో పేర్కొంది. ఢిల్లీలో షెజల్ ఆత్మహత్యాయత్నం ఫొటోలు, వీడియోలు, సూసైడ్ నోట్ కొందరు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్ అయ్యాయి.

ఇదీ వివాదం..: ఆరిజిన్ డెయిరీకి చెందిన ఆదినారాయణ, షెజల్ బెల్లంపల్లిలో డెయిరీ ఏర్పాటు చేయాలని భావించారు. ఇందుకు సహకరించేలా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రైతులకు పాడి గేదెలు సబ్సిడీపై ఇప్పిస్తామని, పాలను తామే కొనుగోలు చేస్తామని రైతులకు చెప్పారు. వారి నుంచి రూ.లక్షలు వసూలు చేశారనే ఆరోపణలున్నాయి. అయితే నెలలు గడిచినా డెయిరీ ఏర్పాటు కాలేదు. ఈ క్రమంలో ఎమ్మెల్యే, ఆరిజిన్ డెయిరీ నిర్వాహకుల మధ్య విభేదాలు తలెత్తాయి. ఆదినారాయణ, షెజల్‌పై పోలీసు కేసు లు నమోదు అయ్యాయి. పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించడంతో ఎమ్మెల్యేతో విభేదా లు మరింత ముదిరాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కొన్ని నెలల క్రితం షెజల్ ఆరోపణలు చేసింది. ఈ మేరకు ఎమ్మెల్యేతో చేసిన వాట్సాప్ చాటింగ్‌లనూ ఆమె బహిర్గతం చేయడం